ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 196 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ మంగళవారం 22- 10 - 2024 వెల - 2
Digital Edition

# సిలిండర్లు ఫ్రీ..



ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ

దీపావళి నుంచి అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటన

సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని వెల్లడి



ఏమేం కావాలంటే..

-ఆధార్ కార్డ్
-రేషన్ కార్డ్
-మొబైల్ నంబర్
-కరెంట్ బిల్లు
-నేటివిటి సర్టిఫికెట్

## అర్హతలు

-విధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరులు కావాలి.
-గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి
-ఆర్థికంగా వెనకబడిన వారైతే అర్హులు
-బీపీఎల్ కుటుంబాలు దరఖాస్తు చేయాలి.
-వైట్ రేషన్ కార్డు ఉన్న వారిని ప్రమాణికంగా తీసుకుంటారు.

అమరావతి: అక్టోబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)

2లో



# రిషికొండ భవనాలను ఆకస్మికంగా పరిశీలించిన పవన్

- విజయనగరం జిల్లాలో డయేరియాపై సమీక్ష
- తిరుగు ప్రయాణంలో విశాఖ వచ్చిన పవన్ కల్యాణ్
- స్థానిక నేతలతో కలిసి రుషికొండ భవనాల పరిశీలన

**విజయనగరం అక్టోబర్ 21 (రిపబ్లిక్ న్యూస్)** ఇవాళ విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా పరిస్థితులను సమీక్షించిన అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విశాఖ చేరుకున్నారు. అక్కడి రుషికొండ భవనాలను ఆకస్మికంగా పరిశీలించారు. రుషికొండపై ఉన్న టూరిజం విభాగం భవనాలన్నీ కలియదిరిగారు. అధికారులను అడిగి ఆ భవనాలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో పవన్ వెంట జనసేన నేతలతో పాటు విశాఖ ఎంపీ భరత్, ఎమ్మెల్యే విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం, పవన్ కల్యాణ్ విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు.



# ఏపీ హైకోర్టును ఆశ్రయించిన అల్లు అర్జున్

- ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన జనం
- ముందస్తు అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించారంటూ వీఆర్ఓ పోలీసులకు ఫిర్యాదు
- దీంతో అల్లు అర్జున్‌తో పాటు శిల్పారవిపై కేసు నమోదు
- ఏపీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర తరపున నంద్యాలలో బన్నీ ప్రచారం

నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్

టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ ఎన్నికల సందర్భంగా వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర తరపున నంద్యాలలో ఈ ఏడాది మే 11వ తేదీన బన్నీ ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి అభిమానులు, జనాలు పోటెత్తారు.అయితే, ఈ కార్యక్రమానికి శిల్పారవి గానీ, అల్లు అర్జున్ తరపున గానీ ముందస్తు అనుమతి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో స్థానిక వీఆర్ఓ అనుమతి లేకుండా భారీ జన సమీకరణ జరిగిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో శిల్పారవితో పాటు బన్నీపై సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 ఉల్లంఘన కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయమై తాజాగా అల్లు అర్జున్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఎన్నికల సమయంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను న్యాయస్థానం స్వీకరించింది. మంగళవారం విచారించే అవకాశం ఉందని సమాచారం.



# ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో ప్రసంగించిన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

2లో

## అగ్ర రాజ్యాలకు దీటుగా భారతదేశం అభివృద్ధి బాటలో.

**ఢిల్లీ ప్రతినిధి, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్ :** ఆస్ట్రేలియా మెలబోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ నుదేశించి అద్భుతంగా, భారతీయుల మానవత్వం, సేవా గుణం, అగ్ర రాజ్యాలకు దీటుగా భారత్ ఆర్థికంగా ఎదగడం , ప్రపంచ దేశాలతో భారతదేశం స్నేహం, ఆస్ట్రేలియా - భారతదేశం ఎగుమతులు, దిగుమతుల బలోపేతం, మనవాళి మనుగడకు భారత్ - ఆస్ట్రేలియా తీసుకోవాల్సిన సాంకేతిక, శాస్త్రియ, శక్తి, నైపుణ్యం జోడించినప్పుడే భవిష్యత్ మానవాళి కి ప్రయోజనం ఉంటుందని, భారత్ - ఆస్ట్రేలియా బంధం బలోపేతం కోసం ఇరుదేశాలు ముందుండాలని, ఆస్ట్రేలియాలోని భారత సంతతికి చెందిన వైద్యులను ప్రోత్సహించించెందుకు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని, స్వతహాగా ఇంటర్వేన్షన్ రేడియాలాజిస్ట్ డాక్టర్ అయిన నన్ను

# తెలంగాణ పోలీసులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

- వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారం
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- ఎస్ఐ, సీఐ స్థాయి అధికారికి రూ. 1.25 కోట్ల పరిహారం
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు
- ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామన్న సీఎం

తెలంగాణరిపబ్లిక్ న్యూస్



పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పోలీసులపై వరాల జల్లు కురిపించారు. వీరమరణం పొందిన పోలీసుల కుటుంబాలకు రూ.1కోటి నష్టపరిహారంగా ఇస్తామని ప్రకటించారు.

-మిగతా2లో



# ఈ నెల 24న ఏపీ, తెలంగాణ అపరిష్కృత అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్న పలు అంశాలు తరచూగా సమావేశాలు నిర్వహిస్తున్న కేంద్ర హోంశాఖ

2లో

ఏపీ, తెలంగాణ మధ్య విభజన సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లయినప్పటికీ, ఇంకా అనేక అంశాలు ఓ కొలిక్కి రావాల్సి ఉంది. ఈ అపరిష్కృత అంశాలపై కేంద్ర హోంశాఖ చొరవ తీసుకుని సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. తాజాగా, ఈ నెల 24న కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భేటీలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనే ఈ సమావేశానికి హాజరుకావాలని తెలంగాణ సీఎస్ కు కేంద్ర హోంశాఖ సమాచారమిచ్చింది.

# కేంద్రమంత్రి అమిత్ షాతో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

- 40 నిమిషాలపాటు పలు అంశాలపై చర్చ
- కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించిన నారా లోకేశ్
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నారంటూ అమిత్ షాకు కృతజ్ఞతలు

వివరాలు 2లో




# మచిలీపట్నం మెడికల్ కాలేజికి పింగళి వెంకయ్య పేరు

- పేరు మార్పుపై ప్రతిపాదన చేసిన వైద్య విద్య డైరెక్టర్
- జీవో జారీ చేసిన వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి




మచిలీపట్నం మెడికల్ కాలేజీకి భారత త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు పెట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మహనీయునికి ఘన నివాళిగా ఇక నుంచి మచిలీపట్నం వైద్య కళాశాలను శ్రీ పింగళి వెంకయ్య గవర్నమెంట్ మెడికల్ కాలేజిగా పిలవనున్నారు.

2లో

# అమరులైన పోలీసులకు ఘన నివాళి

## బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఘనంగా అమరవీరుల దినోత్సవం

**బండి ఆత్మకూరు,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై యం.జగన్ మోహన్ సిబ్బందితో కలిసి అమరులైన పోలీసులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు అమరులైన పోలీసుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజారక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఇలాంటి బాధ్యత యుతమైన విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అసువులుభాసారు.అమరులైన పోలీసులను స్మరించుకోవడం కోసం ప్రత్యేకంగా ఒకరోజు కేటాయించడం చేయడం ఆనందదాయకమన్నారు. కాకి యూనిఫామ్ ధరించి ప్రజా రక్షణ కోసం ప్రజలకు సేవలు అందించడం కొందరికే వస్తుందన్నారు.అలాంటి అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు అక్బర్, లింగస్వామి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










## జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 112, 1930 టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన

**నంద్యాల క్రైం, అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు, రమేష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు సోమవారం 112, 1930 టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సదరు పోస్టర్లను మొదటగా నంద్యాల టౌన్ లోని ఆటోలకు అతికించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలు, ఇతరులు ఎవరైనా బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీచింగ్, గృహ హింస, అవమానానికి గురి చేయడం, బెదిరించడం మొదలగు వాటి వలన ఇబ్బంది పడినట్లయితే, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ద్వారా అనగా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ఎక్స్ వాటి ద్వారా సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోయి ఉంటే వెంటనే 112, 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసినయెడల నంద్యాల పోలీసులు మీకు రక్షణగా ఉంటారని తెలియజేయుచున్నాము. ఈ అవగాహన కార్యక్రమం ఆటోలకు పోస్టర్లు అతికించడం ద్వారా మాత్రమే కాకుండా అన్ని కళాశాలలు, పాఠశాలలు, ముఖ్యమైన కూడళ్ళు, రైల్వే స్టేషన్, బస్టాండ్లలో నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతుందని కావున జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ వారి సేవలను కోరవచ్చని, నిరంతరం నంద్యాల పోలీసులు ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటారని తెలియజేయుచున్నాము. ఈ వినూత్న కార్యక్రమానికి నాంది పలికిన మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములుని జిల్లా ఎస్పీ అభినందించారు.

## విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ ఐ జగన్మోహన్



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):-** మితిమీరిన స్మార్ట్ ఫోన్ వినియోగం వల్ల ఫేక్ కాల్స్,మోసపూరిత మెసేజ్ లపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ జగన్మోహన్ సూచించారు.సోమవారం సాయంత్రం ఆయన స్థానిక మోడల్ స్కూల్లో హాస్టల్ విద్యార్థినీలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సోషల్ మీడియా విద్యార్థిని,విద్యార్థులపై ప్రభావం చూపుతోందన్నారు. అలా కాకుండా విద్యార్థులు చదువుకు సంబంధించిన విషయాలను మాత్రమే సోషల్ మీడియాలో శోధించి తీసుకోవాలన్నారు.అంతేగాని అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేసి అనర్థాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు.అలాగే హాస్టల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినిలను కోరారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్, ర్యాగింగ్,మాదకద్రవ్యాల వినియోగం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రేమ పేరుతో ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై ఎప్పుడైనా, ఎక్కడైనా 100,112 నెంబర్లకి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు,గురువులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

## అమరులైన పోలీసులకు ఘన నివాళి

### బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఘనంగా అమరవీరుల దినోత్సవం



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై యం.జగన్ మోహన్ సిబ్బందితో కలిసి అమరులైన పోలీసులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు అమరులైన పోలీసుల సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రజారక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఇలాంటి బాధ్యత యుతమైన విధి నిర్వహణలో ఎందరో పోలీసులు అసువులుభాసారు.అమరులైన పోలీసులను స్మరించుకోవడం కోసం ప్రత్యేకంగా ఒకరోజు కేటాయించడం చేయడం ఆనందదాయకమన్నారు. కాకి యూనిఫామ్ ధరించి ప్రజా రక్షణ కోసం ప్రజలకు సేవలు అందించడం కొందరికే వస్తుందన్నారు.అలాంటి అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు అక్బర్, లింగస్వామి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, అక్టోబర్ 21, ( రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని ఎస్ డి పి ఓ కార్యాలయం వద్ద సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సి సి ఎస్ పోలీస్ స్టేషన్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయబడి ఉంటుందని, జిల్లాలో ఏదైనా గ్రేవ్ క్రైమ్ జరిగినప్పుడు కేసు నమోదు ఆధారంగా దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుంది. అనగా రాబరీ కేసులు, దొంగతనం, సైబర్ క్రైమ్ చీటింగ్ కేసులు మొదలగు వాటిని దర్యాప్తు చేయడం, నేరాల నియంతరణకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు ఏదైనా ముఖ్యమైన పండుగల సందర్భంలో, అవసరాలను బట్టి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు మీ ఇంటిలోని విలువైన వస్తువులు బ్యాంక్ లాకర్లో గాని మీ వెంట గాని తీసుకొని వెళ్లాలని, మీరు ఉండే పరిధిలోని పోలీస్ స్టేషన్ తెలియజేసిన యెడల సంబంధిత స్టేషన్ వారు లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా మీ ఇంటిలో దొంగలు పడకుండా పహారా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి దొంగతనాలు, రాబరీలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణకు శాంతిభద్రతల పరిరక్షణకు ఆటంకం కలిగిన వెంటనే కనుగొనే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలి.

**కర్నూలు, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తమ మేనిఫెస్టో ప్రకారం ప్రతి రైతుకు వ్యవసాయానికి పెట్టుబడిగా ఒక్కొక్క రైతుకు 20వేల రూపాయలు చొప్పున జమ చేయాలని సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి. తంబోవడం శ్రీనివాసరావు లు మాట్లాడుతూ సాగుకు పెట్టుబడి సాయం 20వేల రూపాయలుఇస్తామని చెప్పారు. రైతులు ఈ సంవత్సరం వ్యవసాయం ప్రారంభం సమయం నుండి ఇప్పటివరకు ఈ డబ్బులు వస్తాయని ఎదురు చూశారు. కానీ డబ్బులు రాలేదు. రాకపోయినా రైతులు అప్పులు చేసి వ్యవసాయం ప్రారంభించారు. ఈ ఖరీఫ్ సీజన్ సెప్టెంబర్ నెల చివరితో పూర్తయింది. అయినా కానీ రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ డబ్బులు ఎంతవరకు విడుదల చేయలేదు. ఈ డబ్బుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రైతులు అప్పులు చేసి బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఇతర ప్రైవేట్ గా అప్పులు చేసి సాగు చేశారు.సాగుకు పెట్టుబడి సాయం ఇప్పుడు ఇస్తే కోతలకు నూర్పురకులకు ఇతర రకాల అవసరాలకు, లేదా తెగుళ్లు సోకిన పంటలకు రసాయనిక మందులు పిచికారి చేయడానికి తదితర ఖర్చులకు ఉపయోగపడతాయి.కానీ ప్రభుత్వము ఇంతవరకు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. అంతేకాక 2018 వ సంవత్సరంలో కర్నూలు జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. కర్నూలు జిల్లాలోనే కాకుండా రాయలసీమ జిల్లాలు ప్రకాశం జిల్లాలో కూడా తీవ్రమైన కరువుకు గురి అయింది.ఈ ప్రాంతాల్లో 87 మండలాలను కరువు మండలాలుగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించింది. 2018 సంవత్సరం పంట నష్టపరిహారం డబ్బులు ఇంతవరకు విడుదల చేయలేదు. అంతేగాక 2023వ సంవత్సరం రబీలో పంటలు నష్టపోయిన వారికి పంట నష్టపరిహారం డబ్బులు కూడా విడుదల చేయలేదు. కాబట్టి తక్షణమే ఈ డబ్బులు కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అంతేకాక ఈ సంవత్సరం కర్నూలు జిల్లాలో వేరుశనగ,కంది, పత్తి కొర్ర ,పచ్చిమిర్చి తదితర పంటలకు ధరపూర్తిగా పడిపోయింది. వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి రైతుల దగ్గర పంట చేతికి వచ్చే సమయంలో ధరలను తగ్గించేస్తున్నారు.కావున తక్షణమే మార్క్ ఫెడ్, ఆయిల్ ఫ్ఫెడ్ ద్వారా రైతులకు లాభదాయకమైన ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. పత్తి పంటకు ఒక క్వింటాల్ కు 10వేల రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలిపై డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అన్నదాత సుఖీభవ డబ్బులు ప్రతి రైతుకు 20వేల రూపాయలు చొప్పున తక్షణమే రైతుల అకౌంట్లో వేయాలి.పత్తి, పచ్చిమిర్చి, కంది, వేరుశెనగ , కొర్ర తదితర పంటల ధర పతనమైనప్పుడు మార్క్ఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. 2018 వ సంవత్సరం పంట నష్టపరిహారం డబ్బులు తక్షణమే విడుదల చేయాలి. 2023వ సంవత్సరంలో రబీలో నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం డబ్బులు తక్షణమే విడుదల చేయాలి. రైతులను వ్యవసాయ మార్కెట్లో దోపిడీ చేయకుండా దళారీలు ఏర్పడి రైతుల నుండి రైతులు పండించిన పంటలకు ధర తగ్గించకుండా చేయాలి. రైతుల దగ్గర గ్రామీణ ప్రాంతాల్లో పంటలు కొనుగోలు చేసి వారికి డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టేటటువంటి దళారీలపై కఠిన చర్యలను తీసుకొనితక్షణమే అరికట్టాలి. ఇందులో భాగంగా రైతు సంఘం సమితి సభ్యులు సురేంద్ర యాదవ్, దొడ్డిపాడు భాష తదితరులు పాల్గొన్నారు.



## సిలిండర్లు ఫ్రీ..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దీపావళి పండగ సందర్భంగా మరో కీలక పథకం ప్రారంభించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. పండగ సందర్భంగా మహిళలకు శుభవార్త చెప్పారు. దీపం పథకం కింద ఉచితంగా సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి.. ఆ రోజున దీపం పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.

**ఏడాదికి ఎన్నంటే..** ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు అర్హులైన వారికి దీపం పథకం కింద సిలిండర్లను అందజేస్తారు. ఏడాదికి మూడు సిలిండర్లు మాత్రమే ఫ్రీగా ఇస్తారు. ఇందుకోసం ప్రభుత్వంపై రూ.2,684 కోట్ల భారం పడనుంది. మహిళ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీపం పథకం రాష్ట్ర చరిత్రలో గొప్ప మైలురాయిగా నిలుస్తోందని అభిప్రాయ పడ్డారు. ఆడ పడుచులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

**ఎవరు అర్హులంటే..** ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం ప్రయోజనం పొందేవారికి మాత్రమే దీపం పథకానికి అర్హులు. మిగతా వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.. ఉజ్వల గ్యాస్ లబ్దిదారులకు ఈజీగా దీపం పథకం అమలవుతుంది.

## ఆస్ట్రేలియా పార్లమెంటులో ప్రసంగించిన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి.

ఆస్ట్రేలియా మెల్ బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ ఉభయ సభ్యులనుద్దేసించి ప్రసంగించేందుకు అవకాశం కల్పించిన ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోల్ ఆల్బోనిస్ కు, భారతదేశ ప్రతినిధిగా ఇక్కడకు పంపిన మా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఈ మంచి అవకాశం కల్పించిన మా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## తెలంగాణ పోలీసులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

గోషామహల్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన తర్వాత రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా అమరవీరుల ఫ్యామిలీలకు ఇచ్చే నష్టపరిహారంపై కీలక ప్రకటన చేశారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ వీరమరణం పొందితే కోటి రూపాయలు.. అదే ఎస్ఐ, సీఐ స్థాయి అధికారికి రూ. 1.25 కోట్లు ఇస్తామన్నారు.

ఇక డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలు వీరమరణం పొందితే రూ. 1.50కోట్లు, ఐపీఎస్‌లకు రూ.2కోట్లు పరిహారంగా ఇస్తామని తెలిపారు. అంతేగాక వారి కుటుంబంలో అర్హతను బట్టి గవర్నమెంట్ జాబ్ కూడా ఇస్తామన్నారు. అలాగే శాశ్వత అంగవైకల్యం పొందిన అధికారుల ర్యాంకు ఆధారంగా రూ.50లక్షల వరకు నష్టపరిహారం ఇస్తామని వెల్లడించారు.

## కేంద్రమంత్రి అమిత్ షాతో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదివారం భేటీ అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలను అమిత్ షాకు నారా లోకేశ్ వివరించారు. ఇక రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నందుకు అమిత్ షాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలు అధిగమించి రాష్ట్రం బలమైన శక్తిగా ఎదిగేందుకు కేంద్ర సహాయం ఉంటుందని ఈ సందర్భంగా అమిత్ షా భరోసా ఇచ్చారు.

కాగా అమిత్ షాతో భేటీపై ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ స్పందించారు. కేంద్ర మంత్రితో చాలా మంచి సమావేశం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన పరిణామాలను ఆయనకు వివరించానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ని ఆర్థిక శక్తి కేంద్రంగా తిరిగి నిలపడానికి, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి అమిత్ షా నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం మార్గదర్శకత్వం చేస్తున్న అమిత్ షాకు కృతజ్ఞతలు తెలిపానని ఆయన చెప్పారు.

## ఈ నెల 24న ఏపీ, తెలంగాణ అపరిష్కృత అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం

ఈ సమావేశంలో పలు కేంద్ర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు... విద్యుత్, రహదారులు, ఉక్కు, వ్యవసాయం తదితర శాఖల కార్యదర్శులు కూడా పాల్గొంటారు.

ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను కలిసి విభజన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ తాజాగా సమావేశం ఏర్పాటు చేసింది.

## మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు

ఈ మేరకు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు జీవో జారీ చేశారు.

మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు పెట్టాలని రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్ నుంచి వచ్చిన ప్రతిపాదనను ఆమోదిస్తూ, ఈ జీవో తీసుకువచ్చారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 10 రోజులు జైలు శిక్షనంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైం, అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని మహానంది రోడ్డు వైపు నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన సదరు వ్యక్తులను విచారించి స్వాధీనంలోనికి తీసుకున్నారు. కేసు నమోదు చేసి సోమవారం కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి, ముద్దాయికి 10 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## పగలు రాత్రి .. పాములు , దోమలు:

### మురికి నీటికి వర్షం నీరు తోడై చెరువులా శాంతినగర్ కాలనీ

### పాలకుల అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయాం:

### హాస్పటల్ నుండి వచ్చిన పేషెంటు ఇంటికెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు.

రూ. కోటి తో నిర్మించిన మురికి కాల్వ నిరుపయోగంగా ఉంది. మా ఇళ్ళ ముందు మురికి కాల్వలు నిర్మించి అందులో కలపండి. నగరపాలక సంస్థ పరిధిలో రేడియో స్టేషన్ వీకర్ సెక్షన్ కాలనీ మధ్యనున్న శాంతినగర్ కాలనీలో మెగా నగరపాలక సంస్థ ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. పగలు పాముల బెడద రాత్రి దోమల బెడద తో నరకం అనుభవిస్తున్నామని కాలనీ ప్రజలు అదనపు కమిషనర్ ఆర్ జి వి కృష్ణ ఎదుట తమ గోడు వెల్లబోసుకు న్నారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పి. మల్లికార్జున, స్వామి నాయక్, లక్ష్మమ్మ, ఖాజాబీ, రమాదేవి మాట్లాడుతూ మురికి కాలువలు లేనందువల్ల చిన్నపాటి వర్షం వచ్చినా..మురికి నీటికి వర్షం నీరు తోడై చిన్నపాటి చెరువుల కాలనీ తయారైందని కంప చెట్లు పెరిగి రోడ్డుపై మురికి నీరు వర్షం నీరు నిలిచిన ఫోటోలను అదనపు కమీషనర్ గారికి చూపించారు. రిలయన్స్ గోడౌన్ నుండి కిలోమీటర్ కు పైగా రూ. కోటితో మనిషి లోతు నిర్మించిన భారీ మురికి కాల్వ నిరుపయోగంగా మారిందన్నారు. మా ఇళ్ళ ముందు కాలువలు నిర్మించి పెద్ద మురికి కాలువలో కలపాలని కోరారు.అనేకసార్లు పాలకుల అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.



## కడపలో నవంబర్-10 నుండి 15వ తేదీ వరకు జరిగే అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో నిరుద్యోగ యువత పాల్గొనండి-ఉద్యోగాలు పొందండి

**-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు(అంతర్జాతీయ సమాయసేవకుడు, సింగపూర్)**

**రిక్రూట్మెంట్ పరీక్ష మెరిట్ ప్రకారమే ఎంపిక చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా దళారులకు, ఏజెన్సీలకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, సెలక్షన్ నిస్పక్షపాతంగా జరుగుతుంది:-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు(తెలుగుదేశం పార్టీ సీరియల్ నాయకులు)**



పాములపాడు :- అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఆఫ్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, గుంటూరు వారు,10 నవంబర్ 2024 నుండి 15 నవంబర్ 2024 వరకు డీఎస్ఎ స్టేడియం, కడప (ఆంధ్రప్రదేశ్)లో నిర్వహిస్తున్నట్టు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు %డ% అంతర్జాతీయ సమాజ సేవకుడు(సింగపూర్) డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాసేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, గుంటూరు వారు, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్10టిహెచ్ ట్రేడ్స్మన్, అగ్నివీర్ 8టీహెచ్ ట్రేడ్స్మన్, 10 నవంబర్ 2024 నుండి 15 నవంబర్ 2024 వరకు గుంటూరు (ఆంధ్రప్రదేశ్)లోని డి ఎస్ ఏ స్టేడియంలో కడప రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తూన్నారని అన్నారు.

అగ్నివీర్ ట్రేడ్స్మన్ 8వ తరగతి ఉత్తీర్ణత. సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకొని,వెళ్లాలని సూచించారు. లో అప్లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్కి సంబంధించిన అన్ని పత్రాలు పంపించాలని కోరారు.

రిక్రూట్మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, ఫెయిర్ మరియు పారదర్శకంగా ఉంటుంది మరియు అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసే టౌట్స్/మోసగాళ్ల నుండి జాగ్రత్తగా ఉండాలి. హార్డ్ వర్క్ మరియు ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుంది. టౌట్లు మరియు ఏజెంట్లకు ఎలాంటి పాత్ర ఉండదు మరియు అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు/ఏజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.

## నంద్యాల జిల్లా ర్యాపిడ్, బ్లిట్జ్ చదరంగం పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

**జిల్లా జట్టు ఎంపికలి**

నంద్యాల అక్టోబర్ 21 (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో క్రాంతి




నగర్ లో ఉన్న శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నంద్యాల జిల్లా రాపిడ్ మరియు బ్లిట్జ్ విభాగాలలో నిర్వహించిన చదరంగం జట్ల ఎంపిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు,పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గెలిచినవారు తిరిగి గెలవడం కోసం, ఓటమి చెందిన వారు తదుపరి పోటీలలో విజేతలుగా నిలవడం కోసం క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అవసరం అన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలిచి నంద్యాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వైద్యులు డాక్టర్ నేట్ల మహేశ్వర రెడ్డి, పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపకులు రవి శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు

**రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు:**

రాపిడ్ విభాగంలో నంద్యాలకు చెందిన యు.హర్షవర్ధనాచారి మొదటి స్థానం,ఆళ్లగడ్డ కు చెందిన యం.యుగంధర్

రెండవ స్థానం,బ్రిడ్జి విభాగం మొదటి స్థానం నంద్యాలకు చెందిన

జి.శాలిమ్ మణి కుమార్ ,హర్షవర్ధనాచారి రెండవ స్థానం సాధించి నంద్యాల జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారు

## సన్న చిన్నకారు రైతులకు మినీకిట్ల అధిక దిగుబడి ఇచ్చే విబిఎన్ 8 విత్తనాలు పంపిణీ...

**ఏవో పవన్ కుమార్.**

వెలుగోడు అక్టోబర్ 21 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు మండల రైతు సేవ కేంద్రం నందు సన్న చిన్న కారు రైతులకు ఉచితముగా మినుము విత్తనాల మినీ కిట్లు ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సన్నా చిన్న కారు రైతులు మొక్కజొన్న సోయాచికుడు సాగు అనంతరం రబీ సీజన్లో మినుము పంట వేసుకోవాలని రైతులకు తెలిపారు. విబిఎన్ 8 అను అధిక దిగుబడి ఇచ్చే కొత్త వంగడాలను రైతులు సాగు చేసుకోవాలని, ఒక్కొక్క రైతుకు ఒక్క బస్తా నాలుగు కేజీల మినీ కిట్టుని ఉచితంగా ఇస్తున్నట్లు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు మాజీ ఎంపీటీసీ వీరభద్రుడు వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు ...

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా ఐఏయస్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్.**

**విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం .**

**దేశ, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో(01.09.2023 నుండి 31.08.2024) ప్రాణ త్యాగాలు చేసి అమరులైన 216 మంది పోలీసులకు ఘన నివాళి .**





కర్నూల్ అక్టోబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత , వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా ఐఏయస్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కబర్థి, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ లు అన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పెరేడ్ నిర్వహించారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్మృతి పరేడ్ కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా ఐఏయస్ మాట్లాడుతూ...

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ, నివాళులర్పిస్తూ ఈరోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుందన్నారన్నారు.

భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న హాట్ స్ప్రింగ్స్ వద్ద విధులు నిర్వహిస్తూ ప్రాణాలను కోల్పోయారన్నారు.

ఆ రోజు నుండి అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

దేశ సరిహద్దుల్లోనే కాదు, అంతర్గతంగా ప్రతి రాష్ట్రంలో , జిల్లాలలో, గ్రామాలలో భద్రతకు పోలీసులను ఏర్పాటు చేసుకున్నామన్నారు.

అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థలో పని చేయడం చాలా కష్టతరం, 24 గంటలు పని చేయాల్సి ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదాలు, ఫైర్, ఏదైనా ప్రాణ నష్టం జరిగినప్పుడు వెంటనే స్పందించేది పోలీసులేనన్నారు.

ప్రజల, ధన, మాన , ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారని, అటువంటి పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు.

ప్రజలకు అండగా ఉంటూ, భద్రత కల్పించడానికి మేము ఉన్నామనే భరోసా పోలీసుల ద్వారా ఏర్పడుతుందన్నారు.

ఆ పోలీసుల త్యాగ నిరతిని ఈ రోజు మనం గుర్తు చేసుకోవాలసిన అవసరం ఉంది, ఆ భాధ్యత మన అందరి పై ఉందన్నారు.

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎటువంటి సమస్యలున్నా, సహాయం కావాలన్నా తెలియజేస్తే అండగా ఉంటామన్నారు.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్థి మాట్లాడుతూ...**

మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు, దేశభక్తి మరియు విధేయతలను మేము గుర్తుంచుకుంటామన్నారు. గౌరవిస్తామన్నారు.

దేశ , రాష్ట్ర , సరిహద్దు అంతర్గత భద్రత రక్షణలో పోలీసులు ప్రతిరోజూ సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు.

దేశ భద్రత కోసం రాత్రి , పగలు తేడా లేకుండా విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెడుతూ , ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారన్నారు.

పోలీసుల త్యాగాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందన్నారు.

దేశ , రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేస్తూ ముందుకు పోవడం గర్వకారణమన్నారు.

**జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మాట్లాడుతూ...**

1959 సంవత్సరం అక్టోబరు 21 వ తేదీన భారత్ - చైనా సరిహద్దు లధఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పోలీసు పెట్రోలింగ్ పహారాలో ఉన్నటువంటి 10 మంది సి ఆర్ పి ఎఫ్ జవానుల పై శత్రువులు దాడి చేయగా, ధైర్యసాహసాలతో వారి పై ప్రతి దాడి చేస్తూ పోరాడి వీరమరణం పొందారన్నారు.

స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అన్నారు. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహోన్నతమైనదన్నారు.

వారు ఆ రోజు చేసిన త్యాగాలను గుర్తించి , గౌరవించి, దేశ వ్యాప్తంగా అమరవీరుల దినోత్సం ను ఈ రోజు జరుపుకుంటూ అమరవీరులకు శ్రద్ధాంజలి నిర్వహిస్తున్నామన్నారు.

దేశ , రాష్ట్ర భద్రత కు పోలీసులు పగలనక, రాత్రి అనక విధి నిర్వహణలో ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేస్తున్నారన్నారు.

అమరవీరులను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటూ పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడం వారి కష్టాలకు అండగా నిలబడుతున్నామన్నారు.

జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళు తామన్నారు.

01.09.2023 నుండి 31.08.2024 నాటికి దేశవ్యాప్తంగా 216 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు.

దేశ రక్షణ , శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల సేవలు ఎంతో అమోఘమైనవన్నారు.

అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 216 మంది పోలీసుల పేర్లను ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ చదివి వినిపించగా, వారందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.

అమర వీరుల కుటుంబాల వారిని జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జీ, జిల్లా ఎస్పీ గారు శాలువతో సన్మానించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, శ్రీనివాస రావు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి , పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు,పోలీసు అమరవీరుల కుటుంబాల వారు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..



**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్.**

కర్నూలు క్రైమ్, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్ ::

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 100 ఫిర్యాదులు .ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. అనంతరం కార్యాలయానికి వచ్చిన వృద్ధురాలి వద్ద కు వెళ్ళి ఫిర్యాదు స్వీకరించి న్యాయం చేస్తామని భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 100 ఫిర్యాదులు వచ్చాయి.**

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ..**

నాకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడికి కంటి చూపు సరిగా లేదు. పెద్ద కుమారుడు వెంకటేశ్వర ఆచారి నాకు వచ్చిన ఇల్లును తీసుకొని , నాకు అన్నం, బాగోగులు చూడడం లేదని బిక్షాటన చేయిస్తున్నాడని కర్నూలుకు చెందిన మునెమ్మ ఫిర్యాదు చేశారు. నా కుమార్తె కేశమ్మ ఎమ్ బి ఎ చేసింది. నా కుమార్తె కు అల్ఫా బీట్ గ్రూప్ కంపెనీ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించి రూ. 4 లక్షలు తీసుకొని నకిలీ ఆర్డర్ కాపీ ఇచ్చి మోసం చేసిన అనంతపురం కు చెందిన సత్యనారాయణ పై చర్యలు తీసుకోవాలని గూడూరు మండలం, గుడిపాడు కు చెందిన రైతు దుబ్బన్న ఫిర్యాదు చేశారు. కర్నూలు ఫుడ్ కార్పోరేషన్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని , రూ. 3 లక్షల 50 వేలు తీసుకోని నెలకు రూ. 30 వేలు జీతం వస్తుందని చెప్పి కర్నూలు కు చెందిన ఆయేషాబాను డబ్బులు తీసుకొని మోసం చేసిందని కర్నూలు కు చెందిన వినయ్ గౌడ్ ఫిర్యాదు చేశారు. నది తీర ప్రాంతాల పోర్టులో థర్డ్ ఆఫీసర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన వై. నాగేశ్వరరావు రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని ఆదోనికి చెందిన ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. అత్త, మామలు కుటుంబ సమస్యలు, అవసరాల కోసం నా బంగారం తీసుకొని వాడుకున్నారు. ఇప్పుడు అడిగితే ఇవ్వడం లేదని న్యాయం చేయాలని కర్నూలు , పసుపుల గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. నేను అనంతపురం లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాను. నాకు ఫేస్ బుక్ ద్వారా కార్తీక్ పరిచయం అయ్యాడు. రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని గూడూరు మండలం, నాగాలాపురం కు చెందిన సలీమ ఫిర్యాదు చేశారు. నేను డిగ్రీ పూర్తి చేశాను, నిరుద్యోగిని. నెలకు రూ. 30 వేలు జీతం అని, కర్నూలు కు చెందిన బూమ్ పాగు శ్రేయాన్ నాకు డెకావర్స్ టెక్నాలజీ హైదరాబాద్ లో ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 3 లక్షల 90 వేలు తీసుకొని మోసపూరిత కంపెనీలో ఒక నెల మాత్రమే ఉద్యోగం చేయించుకుని మోసం చేశాడని కర్నూలు కు చెందిన షేక్ సల్మాన్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

## కాటమరాజు దేవాలయ ఏర్పాటుకు కృషి.

వెలుగోడు అక్టోబర్ 21 రిపబ్లిక్ న్యూస్



వెలుగోడు రిజర్వాయర్ మద్రాస్ కాలువ వద్ద ఏర్పాటైన కాటమ రాజు విగ్రహము నకు దేవాలయము నిర్మించుటకు రాష్ట్ర స్థాయి నాయకుల సహకారంతో కృషి చేస్తామని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పేర్కొన్నారు. కాటమరాజు విగ్రహానికి అఖిల భారత యాదవ మహాసభ నాయకులు నాగేశ్వరావు యాదవ్ , ఎస్. రఘు రాముడు యాదవ్, రాజలింగయ్య యాదవ్, శివుడు పూజలు చేసారు. వారు మాట్లాడుతూ గతంలో ఈ విగ్రహం బండి ఆత్మకూరు అనంతయ్య పొలములో ఉండేదని , 1983లో రిజర్వాయర్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన తర్వాత ఈ ప్రాంతాన్ని మునుక భూములుగా గుర్తించి తెలుగంగ అధికారులు విగ్రహాన్ని గట్టు తాండ రస్తాలో మద్రాసు కాలువ వద్ద ఏర్పాటు చేశారని అన్నారు. ఇక్కడి ప్రజలు ఈ విగ్రహానికి ప్రతి గురు, ఆదివారాలలో పూజలు చేస్తారని చెప్పారు. ఇక్కడ దేవాలయ నిర్మాణం కొరకు దాతలు దాతలు ముందుకు రావాలని కోరారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ...

**విద్యార్థి యువజన సంఘాలు జేఏసీ**

వెలుగోడు అక్టోబర్ 21 రిపబ్లిక్ న్యూస్

వెలుగోడు మండలంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వెలుగోడు మండల విద్యార్థి యువజన సంఘాల జేఏసీ నాయకులు ఎం శివశంకర్ ఎన్ కిషోర్ ఎం గణేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానిక సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వెలుగోడు మండలంలోని ఎయిడెడ్ జూనియర్ డిగ్రీ కళాశాలను ప్రైవేటుపరం చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువును దూరం చేశారని వెలుగోడు మండల పరిధిలో ఉన్న విద్యార్థులు ఉన్నతని విద్యను అభ్యసించడానికి ఇతర ప్రాంతాలకు వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు గతంలో జూనియర్ డిగ్రీ కళాశాలలో ఎయిడెడ్ లో ఉండి ఎంతో మంది విద్యార్థుల ఉన్నత చదువులకు బాటలు వేశాయని అయితే గత వైసిపి ప్రభుత్వం ప్రవేట్ పరం చేసి పేద విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మార్చిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం స్పందించి కళాశాలను ప్రభుత్వ పరం చేసి మండల విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి బాటలు వేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కస్తూర్బా స్కూలుకు అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాళ్ళు నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని వెలుగోడు మండలంలోని మోడల్ స్కూల్ కు కస్తూర్బా స్కూలుకు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు



# నంద్యాల జిల్లాలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ..

**విధి నిర్వహణలో ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేము....**

**విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన...**

**జిల్లా కలెక్టర్ .రాజకుమారి గనియా ఐఏఎస్,జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్**




**నంద్యాల క్రైమ్ అక్టోబర్ 21 ( రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పెరేడ్ కమాండర్ నాగభూషణం వద్ద నుండి జిల్లా కలెక్టర్ , ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు విధి నిర్వహణలో మరణించిన వారి వివరాలను అందరికీ తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన పోలీస్ కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందికి అందరికి నమస్కారం. విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

మనందరికీ తెలుసు పోలీస్ ఉద్యోగం అన్నది ఎంతో స్ఫూర్తిదాయకమైన గౌరవప్రదమైన అత్యంత బాధ్యతాయుతమైన ఉద్యోగం ఎందుకంటే పగలనక రాత్రనక వర్షాన్ని ఎండను లెక్కచేయకుండా కఠిన పరిస్థితుల్లో కూడా ప్రజల గురించి పనిచేస్తుంటారు. ప్రజలతో, ప్రజాప్రతినిధులతో ఇతర అధికారులతో సత్సంబంధాలు కలిగిఉంటూ, శాంతిభద్రతల విషయంలో మహిళలపై జరిగే నేరాలు, చాలా సున్నితమైన విషయాలలో చాకచక్యంగా పరిష్కరిస్తూ ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాలి. అందుకే పోలీసు ఉద్యోగం అన్నది చాలా కష్టంతో కూడుకున్నదని తెలియజేశారు.

పోలీసు ఉద్యోగం అంటే కుటుంబంతో చాలా తక్కువ సమయం గడుపుతూ ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం గడపవలసి వస్తుంది అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని రెండింటిని బ్యాలెన్స్ చేసుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని తెలియజేశారు.ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా మేమున్నామని ముందు నిలబడి పనిచేయాలని సంకల్పంతో విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగులందరికీ పేరుపేరున అభినందనలు తెలియజేస్తున్నాను.

ఇలాంటి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో బాధాకరం.వారి యొక్కలోటుని మనం ఎవ్వరము తీర్చలేము కావున అటువంటి వీరులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు నంద్యాల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ తరపున అండగా ఉంటామని కలెక్టర్ తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంనకు విచ్చేసిన నంద్యాల జిల్లా కలెక్టర్ %ు% జిల్లా మేజిస్ట్రేట్ శ్రీమతి. రాజకుమారి గనియా ఐ ఏ ఎస్ ,పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు,నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు , సిబ్బంది అందరికి నమస్కారము.

పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకొనుటకు ప్రతి సంవత్సరము అక్టోబర్ 21 వ తేదీని పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా పరిగణిస్తున్నాము.దేశ, రాష్ట్ర భద్రత కోసం పగలనక, రేయనక విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది డ్యూటిని విజయవంతముగా నిర్వహించడములో భాగంగా తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేశారు, చేస్తూనే ఉన్నారు.

ఈ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవ యొక్క అర్థాన్ని, పరమార్థాన్ని గుర్తిస్తూ వీరిని కొనియాడుట మన అందరి కర్తవ్యము. 1959 అక్టోబరు 21 వ తేదీన భారత్ - చైనా సరిహద్దు లఢఖ్లోని హాట్ స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 మంది సి.ఆర్.పి.ఎఫ్



జవానులపై చైనా చొరబాటుదారులు దాడి చేయగా ధైర్యసహసాలతో వారిపై ప్రతి దాడి చేస్తూ తమ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి వీరమరణం పొందినారు.స్వాతంత్ర్యం తరువాత దేశభద్రత కోసం పోలీసులు ప్రాణాలు అర్పించిన మొట్టమొదటి సంఘటన అది. అప్పటి నుండి ప్రతి సంవత్సరము విధినిర్వహణలో మరణించిన పోలీసువారి జ్ఞాపకార్థం అక్టోబర్ 21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా జరుపుకొనుచున్నాము. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహొన్నతమైనది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధినిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది.

పోలీసు అమరవీరులను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటూ అమరవీరుల కుటుంబాలకు అండదండగా ఉన్నాము.అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించడము మరియు వారి కష్టాలకు అండగా నిలుస్తున్నాం. పోలీసు సంక్షేమానికి సిబ్బందికి సంబంధించిన ఆరోగ్య-భద్రత, పోలీసు జీతాల ప్యాకేజీ (పి ఎస్ పి) మరియు పోలీసు భద్రత రుణం, భద్రత వివాహ రుణం, భద్రత గృహ రుణం వంటి వాటిని ఏర్పాటుచేయడం జరిగింది.పోలీస్ సిబ్బంది ఐక్యత కోసం శిక్షణ, క్రీడా పోటీలు, భధఖానా మొదలగు వాటిని ఎప్పటికప్పుడు జరిపించడం జరుగుతుంది.పోలీస్ సిబ్బంది ఎవరైనా చనిపోతే వారికి, వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకొరకు 25,000/- రూపాయలు ఇవ్వటం జరుగుతుంది. అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈరోజు పోలీసులు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తూ అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ జోహార్లు అర్పిస్తున్నాము.

# ప్రజల సమస్యలను రీ ఓపెన్ కాకుండా నాణ్యతతో పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.



**కర్నూలు, అక్టోబరు, 21, రిపబ్లిక్ న్యూస్ :** ప్రజల సమస్యలను రీ ఓపెన్ కాకుండా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 36 అర్జీలు రీ ఓపెన్ అయ్యాయని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..రీ ఓపెన్ అయిన దరఖాస్తులను సంబంధిత శాఖల పై అధికారులు పరిశీలించి వారి ఎండార్స్మెంట్ ను అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిఎం కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులు 30 పెండింగ్ ఉన్నాయని, ఈ సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు..ఎప్పటికప్పుడు వచ్చిన పిటిషన్లను ఓపెన్ చేసి, నిర్దేశించిన గడువుకు ముందే సమస్యలను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే సర్వే ప్రక్రియను పూర్తి చేయండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే సర్వే ప్రక్రియను ఈనెల 24వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఇఓ సుధాకర్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి జిల్లా పంచాయతీ అధికారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిచ్చేందుకు చేపట్టిన సర్వే ప్రక్రియ ఈనెల 24 తేదీలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశించిన 26,784 మంది నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత నిరక్షరాస్యులకు ఉచిత విద్యాబోధన అందించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదేళ్ల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డిఆర్డీఏ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయత్ రాజ్ శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి గ్రామసభలు - తహసిల్దార్ ఆల్ఫ్రెడ్



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 21, (రిపబ్లిక్ న్యూస్):-** గతంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు.ఇందులో భాగంగా ఆయన సోమవారం విలేక రులతో మాట్లాడారు. బండి ఆత్మకూరు మండలంలో రీ సర్వే జరి గిన గ్రామాల్లో నేటి నుంచి రెవెన్యూ గ్రామసభలు జరగను న్నాయ న్నారు.వీటి కోసం తహసిల్దార్,డిప్యూటీ తహసిల్దార్ రీ సర్వే ,మం డల సర్వేయర్,ఆర్ ఐలతో పాటుస్థానిక వీఆర్వో,విలేజ్ సర్వేయర్ ఒక బృందంగా ఏర్పడి గ్రామ సభల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారన్నారు.ఈనెల22న తొలి రోజు భోజనం గ్రామంలో గ్రామ సభలు ప్రారంభమవుతాయన్నారు. 23న ఏ.కోడూరు,24న బి.కోడూరు,25 కాకనూ రు,26 నారాయణపురం,29 పరమటూరు,30 పార్నపల్లి, నవంబర్ 1న పెద్దదేవ లా పురం, 2న సంత జూటూరు,5న ఎర్రగుంట్ల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగు తుంద న్నారు. ఈ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరా రు.

# మంద కృష్ణ మాదిగతోనే మాదిగలకు ఆత్మగౌరవం

**పాములపాడు అక్టోబర్ 21 (రిపబ్లిక్ న్యూస్):-**మాదిగ జాతి ఆత్మగౌరపోరాటంలో భాగంగా.మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న ఆశయాల కోసం మాదిగ జాతి ఉద్యమంలో భాగంగా కమిటీల నిర్మాణం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నాలుగు నెలల క్రితం గాయపడిన నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు మరియు.పాములపాడు మండల నాయకులు శేఖర్ లను పాములపాడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బి.మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు కె.వి.రమణ మాదిగ ప్రస్తుత నందికొట్కూరు. మండలం.ఇన్చార్జి మరియు జిల్లా సీనియర్ నాయకులు ప్రేమరాజు, కొండే పోగు.నాగరాజు,జిల్లా నాయకులు వీరగల.రాజ్యం మరియు నందికొట్కూరు నియోజకవర్గం నాయకులు అడ్డాకుల ప్రసాద్ మరియు కొత్తపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనకం.నాగన్న సందర్శించి మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కమిటీ నిర్ణయం మేరకు ఆర్థిక చేయూతను అందించడం జరిగింది. ఈ సందర్భంగా యాక్సిడెంట్లో గాయపడిన ఎమ్మార్పీఎస్ నాయకులు కె.నాగరాజు, కె.శేఖర్ -మాట్లాడుతూ జాతి ఆత్మగౌరవం ముఖ్యం అన్నారు.



# శంకుస్థాపన చేసిన 1026 పనులను జనవరి 15లోగా పూర్తి చేయండి.

**కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్ ::** పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన 1026 పనులను వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు, పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాలు, స్వీప్, ఈ ఆఫీస్, రెవెన్యూ సదస్సులు, 200వందల రోజుల కార్యచరణ ప్రణాళిక, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా సీసీ రోడ్లు, బీటి రోడ్లు, డ్రైన్లకు సంబంధించి 1026 పనులకు శంకుస్థాపన చేశామని వచ్చే ఏడాది జనవరి 15లోగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో మాట ఇచ్చామని ఈ మేరకు పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి 368 మంది వెండర్స్ రిజిస్ట్రేషన్ పూర్తయిందని, మిగిలిన వెండర్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని మండల తాసిల్దార్లను, ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా చదవాలన్నారు. వెబ్ ల్యాండ్ ప్రకారం కాకుండా సాగులో ఉన్న వ్యక్తుల పేర్లు మాత్రమే ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 122 కార్యాలయాలు ఉన్నాయని కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని వచ్చిన ఫైలన్నింటిని ఒకటి, రెండు రోజులలో క్లియర్ చేస్తున్నప్పటికి ఈ ఆఫీస్ ద్వారా పంపడానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. తానూ ఆమోదం తెలిపిన ఫైళ్ళకు సంబంధించి ప్రొసీడింగ్ ఉత్తర్వులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఉత్తర్వులు జారీ చేయడం ఆలస్యం అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సౌలభ్యం కొరకు ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు జిల్లా అధికారులు విరాళాలుగా ఇచ్చినప్పటికీ సంబంధిత మెటీరియల్ ను సంక్షేమ వసతి గృహాల్లో ఏర్పాటు చేయడంలో సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు విఫలం కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మంగళవారం సాయంత్రంలోగా సంబంధిత మెటీరియల్ ఫిక్స్ చేసినట్టు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర పండుగలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆహ్వానాలు ప్రోటోకాల్ ప్రకారం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకొని వచ్చే సోమవారంలోగా రిజిస్ట్రేషన్ అయిపోవడంతో పాటు బైలాస్ సంబంధిత వివరాలన్నీ నివేదించాలని జిల్లా రిజిస్టార్ ను కలెక్టర్



ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నమోదు చేయడంతో పాటు లీగల్ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ శాఖలో 35, ఇతర శాఖలకు సంబంధించి 123 కంటెంప్ట్ కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మధ్యంతర, తుది ఉత్తర్వులు అమలు చేయకపోతే కంటెంప్ట్ కేసులు నమోదయితాయని కలెక్టర్ తెలిపారు. 17 సంవత్సరాల నిండిన యువతను కూడా ఓటర్ల జాబితాలో నమోదుకు సంబంధించి స్వీప్ కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. వచ్చే నెల 13వ తేదీ వరకు సమయం ఉందని అన్ని విద్యాసంస్థలోని యువతను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 200 రోజుల కార్యచరణ ప్రణాళికలో రూపొందించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలాన్నారు. ఉపాధి హామీ కింద 850 గోకుల షెడ్లకు గాను 129 గోకుల షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని మిగిలిన వాటికి సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కు సంబంధించి 43 లక్షల రూపాయల మొత్తాలను తిరిగి జమ చెయ్యని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ రీ సర్వే చేసిన 173 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి సర్వేకు సంబంధించిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# సీఎం కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి



**ఏపీ సేవా సర్వీసులను క్లియర్ చేయండిలి.**

**పిజిఆర్ఎస్ కు 211 విజ్ఞప్తులు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 21, రిపబ్లిక్ న్యూస్ ::** రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని





సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సియం కార్యాలయం నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఫిర్యాదులకు సంబంధించి సరియైన ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని 72 గంటలకు మించి ఒక్క గ్రీవెన్స్ కూడ పెండింగులో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన ఫిర్యాదులు, సరైన ఎండార్స్ చేయని అధికారులకు మెమోలు జారీ చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు ఏదేని శాఖకు సంబంధించినది కాకపోతే సంబంధిత శాఖకు తక్షణమే ఫార్వర్డ్




చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో పెండింగ్లో ఉన్న 46 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి 1337 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు,.. అవుకు మండలం ఎనకండ్ల గ్రామం నివాసి ఎం రామయ్య సర్వేనెంబర్ 492లో మా నాన్నగారి పేరిట ఉన్న ఎకరా పొలం గత 13 సంవత్సరాల నుండి మా తమ్ముడు అనుభవిస్తున్నాడని సంబంధిత పొలాన్ని ఇద్దరు అన్నదమ్ములకు పంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. గడివేముల మండలం గడిగిరెవుల గ్రామ ప్రజలు




ప్రమాదకరంగా శిథిలావస్థలో ఉన్న నీళ్ల ట్యాంక్ ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు విభిన్న ప్రతిభావంతులైన ప్రత్యేక అవసరాలు గల ఐదు మంది బదిరులకు టచ్ స్క్రీన్ ఫోన్ లను, ఒకరికి లాప్టాప్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com